# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 25, జులై 2023 8 పేజీలు


## ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఓటరు శిబిరాలు

-తప్పుల సవరణకు మరో అవకాశం



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

నాలుగు రోజులుగా ఎవతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం మంచిర్యాల మండల తహసిల్దార్ విన్న రాజేశ్వర్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీర ప్రాంతం, బైపాస్ రోడ్డు ఏసిసి ప్రాంతాలలో ప్రవహిస్తున్న రాళ్లవాగు వరద పరిస్థితులను పరిశీలించారు.

2లో..



వివరాలు 2లో..

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా... ఉండాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులోకి ఉండాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

నాలుగు రోజులుగా ఎవతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం మంచిర్యాల మండల తహసిల్దార్ విన్న రాజేశ్వర్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీర ప్రాంతం, బైపాస్ రోడ్డు ఏసిసి ప్రాంతాలలో ప్రవహిస్తున్న రాళ్లవాగు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలతో ఆపటు జిల్లాలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని ఈ నేపథ్యంలో లోతట్టు ఆపంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అత్యవసర సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా అత్యవసర సేవల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. గోదావరి నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

## సీజనల్ వ్యాధులతో జర... జాగ్రత్త





- చల్లగా ఉండే వాతావరణం సూక్ష్మజీవుల పెరుగుదలకు అనుకూలం
- వర్షాకాలం అంటు వ్యాధులకు, వైరస్ ఫీవర్లకి కేరాఫ్ అడ్రస్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త


వర్షాకాలం వచ్చేసింది...!వాన తనతో కొంత హాయిని, కొంత చిరాకు, కొంత అనారోగ్యాన్ని కూడా తీసుకొస్తుంది. వారం రోజుల నుంచి వాతావరణ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. వానాకాలంలోకి ప్రవేశించేముందు రకరకాల వ్యాధులు దాడి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో సూక్ష్మజీవుల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. మరి ఈ కాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనుసరించవలసిన ఆహారపు అలవాట్లు ఏమిటో, డాక్టర్లు ఎలాంటి సలహాలు, సూచనలు చేస్తు ఉన్నారో గమనిద్దాం. ఈ కాలంలో త్రాగునీరు కలుషితం అవడం వల్ల డీహైడ్రేషన్, దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇన్ఫ్లుఎంజా, ఇవి ఎక్కువగా దాడి చేస్తాయని చెబుతున్నారు. పర్యావరణంలో అంటూ బ్యాక్టీరియా వైరస్ల కారణంగా అంటువ్యాధులు, వైరల్ ఫీవర్లు ఎక్కువగా ప్రబలుతాయి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో 70శాతం వరకు వీటిని నిరోధించే శక్తి మన చేతుల్లోనే ఉంది. ఈ వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటేంది ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. ఇది గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది కలుషిత నీరు త్రాగినప్పుడు కలుషితమైన ఆహారం తిన్నప్పుడు ఈ వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. ఇది సోకితే ఒళ్ళు నొప్పులు జ్వరం, నీరసం, నిస్సత్తువ, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతు నొప్పి ముక్కు కారడం, దగ్గు చర్మంపై దద్దుర్లు, ఉదరములో నొప్పి వంటి లక్షణలు కనిపిస్తాయని చెబు తున్నారు.



వివరాలు 2లో..

3లో...

## ప్రారంభమైన... మొహారం పండుగ



2లో..

- 27న భక్తులకు హుస్సేన్ హుస్సేన్ దర్శనం
- ముస్తాబైన హుస్సేన్ హుస్సేన్ దేవస్థానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ధర్మం కోసం జరిగిన ఓగొప్ప యుద్ధానికి ప్రతీకనే ఈ మొహరం పండగ షియా తెగ వాళ్లు ఈపండుగను పాటిస్తూ ముస్లింలు దైవంగా భావించే మహమ్మద్ ప్రవక్త మనుమలైన హుస్సేన్ హుస్సేన్‌లు ఇస్లాం ధర్మాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కళ్ల బాగోగుల కోసం పోరాటాలు చేస్తూ మరో తెగకు చెందిన వాళ్లు ధర్మాని ఉల్లంఘించి ప్రజలను కష్టాలు పెడుతుండడంతో హుస్సేన్ హుస్సేన్‌లు వాళ్లతో ధర్మ యుద్ధాన్ని చేసి అమరులుగా నేటికీ ధర్మం కోసం పోరాడిన గొప్ప రాజులుగా పేరుగాంచారు. వాళ్లను తరతరాల నుంచి స్మరించుకుంటూ కులమతాలు భేదాలు లేకుండా మతసామర్యానికి ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెలగా అనగా భావిస్తారు.చంద్రమాసం నెలవంక ఏర్పడిన రోజు నుంచి ఈపండుగను ప్రారంభిస్తారు. మొహరం పండుగను తరతరాలుగా తలమడుగు మండల కేంద్రంలో కులమతాలకు అతీతంగా పది రోజులుగా ఘనంగా నిర్వహించుకుంటారు. చివరి ఐదు రోజుల పాటు ప్రత్యేక నిష్టతో ఉండి పీరీల సేవలోనే నిమగ్నమై ఉంటారు.

## అర్జీదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

ప్రజావాణిలో వచ్చినటువంటి అర్జీదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారులు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో సమర్పించారు.

# సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** వర్షాకాలం వచ్చేసింది...! వాన తనతో కొంత హాయిని, కొంత చిరాకు, కొంత అనారోగ్యాన్ని కూడా తీసుకొస్తుంది. వారం రోజుల నుంచి వాతా వరణ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. వానా కాలంలోకి ప్రవేశించేముందు రకరకాల వ్యాధులు దాడి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో సూక్ష్మజీవుల పెరుగుదలకు అను కూలంగా ఉంటుంది. మరి ఈ కాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకొవాలో అనుసరించవలసిన ఆహరపు అలవాట్లు ఎమిటో, డాక్టర్లు ఎలాంటి సలహాలు, సుచనలు చేస్త ఉన్నారో గమనిద్దాం. ఈ కాలంలో త్రాగునీరు కలుషితం అవడం వల్ల డిహైడ్రేషన్, దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, ఇన్ఫ్లు ఎంజా, ఇవి ఎక్కువగా దాడి చేస్తాయని చెబు తున్నారు. పర్యావరణంలో అంటూ బ్యాక్టిరియా వైరస్ల కారణంగా అంటువ్యాధులు, వైరల్ ఫీవర్లు ఎక్కువగా ప్రబలుతాయి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో 70శాతం వరకు వీటిని నిరోధించే శక్తి మన చేతుల్లోనే ఉంది.

**-వైరల్ ఫీవర్ అంటే ఏమిటి...? ఎలా సోకుతుంది, లక్షణాలు ఏమిటి?**

ఈ వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటేంది ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. ఇది గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది కలుషిత నీరు త్రాగినప్పుడు కలుషితమైన ఆహారం తిన్నప్పుడు ఈ వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతు నొప్పి ముక్కు కారడం, దగ్గు చర్మంపై దద్దర్లు, ఉదరములో నొప్పి వంటి లక్షణలు కనిపిస్తాయని చెబుతున్నారు.

**-దీనికి ప్రథమ చికిత్స ఏమిటి?**

వైరల్ ఫీవర్కి సంబంధించిన లక్షణలు కనిపించినప్పుడు రోగికి నీళ్ల ఎక్కువగా తాగిం చాలి, తగినంత విశ్రాంతినివ్వాలి, తేలికపాటి ఆహారాన్ని ఇవ్వాలి. ముఖ్యంగా రోగి ఆందోళన చెందకుండా చూసుకోవాలి. ఈ వైరస్ నాశనం అవ్వడానికి కొత్తిమీరతో చేసిన టీ, మెంతి వాటర్ తాగించాలి.

**-ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రోగ, నిరోధక శక్తిని ఎలా పెంచుకోవాలి...**

వైరల్ ఫీవర్ త్వరగా వ్యాప్తి చెందుతుంది కాబట్టి ఆహారం షేర్ చేసుకోవద్దు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి. బయటి ఆహారాన్ని మానేయాలి, వేడిగా ఉన్నప్పుడే ఆహాన్ని బుజించాలి, పరిశుభ్రతను పాటించాలి. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి నారింజ నిమ్మకాయలు, ఉసిరిలో సి విటమిన్ ఉంటుంది. అధిక ఫైబర్ ఉన్న బార్లీగోధుమ బియ్యాన్ని, తాజా పండ్లు పచ్చి కూరగాయలను ఎక్కువగా బుజించాలి. వర్షంలో వెళితే గొడుగు లేదా రేన్ కోట్లను తప్పనిసరిగా వాడాలి.

**-చిన్న పిల్లల విషయంలో మరీ జాగ్రత్తా....**

పిల్లలకు చాయ్ బిస్కెట్ సమోసా వంటివి, బయటతయారు చేసిన ఆహార పదార్థాలు, ప్యాకేజ్ జంక్ఫుడ్ మాన్పించాలి. ఇంట్లో తయారు చేసిన స్నాక్స్ని తాజా పండ్లను, పాలు త్రాగే అలవాటు చేయాలి. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూడాలి.

# ప్రారంభమైన మొహరం పండుగ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** ధర్మం కోసం జరిగిన ఓగొప్ప యుద్ధానికి ప్రతీకనే ఈ మొహరం పండగ షియా తెగ వాళ్ల ఈపండుగను పాటిస్తూ ముస్లింలు దైవంగా భావించే మహమ్మద్ ప్రవక్త మనుమల్లైన హస్సేన్ హుస్సేన్లు ఇస్లాం ధర్మాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కళ్ల బాగోగుల కోసం పోరాటాలు చేస్తూ మరో తెగకు చెందిన వాళ్లు ధర్మాని ఉల్లంఘించి ప్రజలను కష్టాలు పెడుతుండడంతో హస్సేన్ హుస్సేన్లు వాళ్లతో ధర్మ యుద్ధాన్ని చేసి అమరులుగా నేటికీ ధర్మం కోసం పోరాడిన గొప్ప రాజులుగా పేరుగాంచారు. వాళ్లను తరతరాల నుంచి స్మరించుకుంటూ కులమతాలు బేధాలు లేకుండా మతసామర్యానికి ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెలగా అనగా భావిస్తారు. చంద్రమాసం నెలవంక ఏర్పడిన రోజు నుంచి ఈపండుగను ప్రాంభిస్తారు. మొహరం పండుగను తరతరాలుగా తలమడుగు మండల కేంద్రంలో కులమతాలకు అతీతంగా పది రోజులుగా ఘనంగా నిర్వహించుకుంటారు. చివరి ఐదు రోజుల పాటు ప్రత్యేక నిష్టతో ఉండి పీరీల సేవలోనే నిమగ్నమై ఉంటారు. ఈనెల 19 తేదీన చిన్నగుండాన్ని తీశారు. సోమవారం పెద్ద గుండాన్ని తీశారు. పెద్దగుండం తీసిన నుంచి అసలైన పండుగగా భావిస్తారు. ఆ రోజు నుంచి డప్పుల చప్పులతో రాత్రిలో గుండాన్ని ఆడుతూ అచ్చేయిదూల అచ్చేయిదూల అనే నినాదాలతో ఓరెత్తిస్తారరు. ఈ పండుగకు కొత్త వస్త్రాలు ధరించి పీరీలన మొక్కుతుంటారు. ఈనెల 27,28,29 తేదీలలో పీరీలు వేసి గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనాలు ఇస్తూ వారి మొక్కులను తీరుస్తాయి. అడుగు గ్రామంలో ముందుగా 26 తేదీన పంజాలు అని పిలుచుకునే మూడు పీరీలు భక్తులకు దర్శనమిస్తాయి. 27న హస్సేన్ హుస్సేన్ పీరీలు భక్తులకు దర్శనమిస్తాయి. 29న జల్తాను ఘనంగా నిర్వస్తారు. తలమడుగులో ఈ జల్తాకు ప్రత్యేక గుర్తింపు ఉంది ఉదయం చావు దేశాన్ని చిత్రీకరించి గ్రామస్తులు బంగ్లా ముందు తీసుకొచ్చి భక్తులందరికీ నవ్వులలో ముంచెత్తుతారు. రాష్ట్ర ప్రజలే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి పక్కన ఉన్న మహారాష్ట్ర నుంచి కూడా అధికంగా భక్తులు ఈ మొహరం పండకు విచ్చేసి తలమడుగు పీరీలను దర్శించుకొని వారి మొక్కులను తీర్చికుంటారు.







## సంఘ కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

మెట్పల్లి - ప్రభాతవార్త :



మెట్పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావుకు మల్లాపూర్ ఒబన్న ఒడ్డేర యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒబన్న ఒడ్డెర కులాస్థుల సంఘ భవన కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం రూ.10లక్షల నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘ అధ్యక్ష, సభ్యులు శాలువతో ఘన సన్మానం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒబన్న ఒడ్డెర యువజన సంక్షేమ సంఘంకు తప్పకుండా రూ.10లక్షల నిధులు ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ అధ్యక్షుడు గండికోట రాజేందర్, ఉపాధ్యక్షుడు శ్రీను, సభ్యులు నరేష్, శివరాత్రి శివాజీ, నవీన్, గంగ నర్సయ్య, శ్రావణ్, మహేష్, లక్ష్మణ్, రాజయ్య, రాధ, నర్సమ్మ, శాలమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు

మెట్పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ మంత్రి కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా మెట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే కల్వ కుంట్ల విద్యాసాగర్రావు ఆధ్వ ర్యంలో సోమవారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అని ౖ స్కూల్లో అభివృద్ధి పనులు, సంఘ భవనాలకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్రావు, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మార్గం గంగాధర్, మండల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** నాలుగు రోజులుగా ఎవతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం మంచిర్యాల మండల తహసిల్దార్ విన్న రాజేశ్వర్తో కలిసి జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీర ప్రాంతం, బైపాస్ రోడ్డు ఏసిసి ప్రాంతాలలో ప్రవహిస్తున్న రాళ్లవాగు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలతో ఆపటు జిల్లాలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాపంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అత్యవసర సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా అత్యవసర సేవల కొరకు సంప్రదించవ్చని తెలిపారు. గోదావరి నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛానీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఓటరు శిబిరాలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2023లో భాగంగా రెండవ సంక్షిప్త ఓటరు జాబితా కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల పంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నూతన ఓటరు నమోదు పేరు, చిరునామా సవరణ, మార్పులు తొలగింపుల కొరకు 2వ సంక్షిప్త ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 26,27, సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరంలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరిచండం జరుగుతుందని జిల్లాలో వయస్సు అర్హత గల ట్రాన్స్జెండర్లు, దివ్యాంగులు, 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు ఆవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శిబిరాలలో ఉదయం 8 గంటలకు విధులకు హాజరు కావాలని, పోలింగ్ కేంద్రాల ప్రక్రియను పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాలలో జిల్లాలో ఎన్నికల రిటర్నింగ్: అధికారులు సమ్మాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలో కనీసం 10 పోలింగ్ కేంద్రాలను సందర్శించి శిబిరాల నిర్వహణ పరిశీలించి సంబంధిత నివేదికను నిర్ణీత ఫార్మాట్లో అందించాలని తెలిపారు. ఓటరు జాబితా సంబంధించిన 6,7,8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చే ఆర్జీదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

ప్రజా వాణిలో వచ్చినటువంటి ఆర్జీదారుల సమస్య లను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆర్జీదారులు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో సమర్పించారు. జిల్లా కలెక్టర్ స్పందించి దరఖాస్తుదారుని సమస్యను ఓపిగ్గా వింటూ కొన్ని పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, ఆయా శాఖలకు సంబంధించిన ఆర్జీదారుల దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా పోడు భూములు, డబుల్‌బెడ్‌రూమ్



ఇల్లు, ఆసరా పింఛన్లు, భూ సమస్యలు, దరణి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వీటిపై తక్షణమే స్పందించ ఆర్జీదారుని సమస్యలను పరిష్కరించాల న్నారు. తహసిల్దార్‌లు వారి వారి పరిధిలో ఉన్న మండలాల్లో జరిగే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే గ్రామాల్లో డెంగ్యూ, తదితర సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని, హరిత హారంలో భాగంగా తమ పరిధిలోని లక్ష్యాలను చేరుకో వాలని, ఆయిల్ ఫామ్ సాగు కొరకు అనుకున్న లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలని ఆదే శించారు. సోమ వారం రోజు ఎక్కువగా దళిత బంధు, డబుల్‌బెడ్‌రూమ్, పెన్షన్, పోడు భూములపై దరఖాస్తులు వెల్లువెత్తున వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన జెడ్పీటీసి

*జన్నారం, ప్రభాతవార్త*



జన్నారం మండల కేంద్రములోని రాఘవేంద్ర లిటిల్ హాన్స పాఠశాలలో 6వ తరగిఇ చదువుతున్నా విద్యార్థి జాడి సాయి సాత్విక్ రుక్మాపూర్ సైనిక్ పాఠవాలలో సీటు సాధించినందుకు జన్నారం జెడ్పీటీసీ రాఘవేంద్ర లిటిల్ హాన్స్ చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ విద్యార్థిని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో సైనిక్ స్కూల్లో సీటు సాధించినందుకు గర్వంగా ఉందని పిల్లలు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్‌చేసి మొక్కలు నాటిన నాయకులు

*కడెం, ప్రభాతవార్త :*



ఐటిశాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కడెం మండల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మధ్యాహ్నం వారు కడెం మండల కేంద్రంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కడెం మండల అధ్యక్షులు జె.చంద్రశేఖర్ గుప్తా, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్ నివాసంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

*కడెం, ప్రభాతవార్త :*



కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోఉ సందర్భంగా భుక్య జాన్సన్ నాయక్ నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారకు. అనంతరం రక్తదాన శిభిరం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా భుక్యా జాన్సన్ నాయక్ లింగాపూర్ యువసేన నాయకులు కల్వకుంట్ల నరేష్ రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడెం మండలంలోని బీఆర్ఎస్ లింగాపూర్ నాయకులు, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాదాసు నగేష్, ఉప సర్పంచ్ కుమ్మరి రంజిత్, కసుల రాజేష్, దుమ్మ సురేష్, నీరటి రాజేంధర్, తరి రమేష్, నీరటి రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*



కన్నెపల్లి మండల కేంద్రంలో మణిపూర్‌లో మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ కన్నెపల్లిలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళపై జరిగిన అత్యాచారం మానవాళికి మచ్చుతెచ్చే విధంగా ఉందని ఈ ఘటనపైచ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. అని ఇకనైనా మహిళా రక్షణ చర్యలు తక్షణమే తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోమాస డాగయ్య, దుగుట చంద్రయ్య, చింతపూడి రాములు, జుమ్మిడి లక్ష్మణన, కుంటాల శ్రీనివాస్, కుంటాల రాజశేఖర్, బాపు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామల దేవిలతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తూలను స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కోల సుధీర్ తన భూమికి సంబంధించిన ధరణిలో పట్టా భూమికి బదులుగా నేషనల్ ఖాతా అని చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత తన భర్త గ్రామ సర్పంచ్‌గా పనిచేస్తున్న సమయంలో హత్యకు గురయ్యారని, అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు తాను జీవించాడానికి పరిహారం కింద భూమిని కేటాయించారని ఇట్టి భూమిని సంబంధించి తన పేరిట ప్రొసిడింగ్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూరు మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ఇప్ప శ్రీనివాస్ తాను 2017 లో మంచిర్యాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ దస్తావేజ్ ద్వారా భూమిని కొనుగోలు చేశామని



ఇట్టి భూమికి పట్టా అందించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. మోడ్రన్ అవేర్నస్ సొసైటి ప్రతినిధులు అర్చన, శ్రావణి, హారికలు తాము ట్రాన్స్‌జెండర్స్‌మని, తమకు అసరా పెన్షన్, రెండు పడక గదులు ఇండ్లు, ప్రత్యేక ఆరోగ్యశ్రీ విద్య, ఉపాధి ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. జైపూర్ మండలం పౌనూర్ గ్రామానికి చెందిన బోయ కిష్టయ్య తన తండ్రి గోపాల్ పూర్ గ్రామానికి సుంకరిగా పని చేసి మృతి చెందారని, ఆ సమయంలో తన అన్న పనిని రొటేషన్ పద్ధతిన చేసుకుందాం/అందుకు తగిన డబ్బులు చెల్లిస్తానని చెప్పి ఒప్పందం చేసుకొని ఇప్పుడు మోసం చేశారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తుఆన్నమని అటవీ అధికారులు ఇట్టి భూమిలోకి రావద్దు, కేసులు నమోదు చేస్తామని అంటున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. జిల్లాలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కె.శివనారాయణ తనకు తాండూరు మండలం మదనాపూర్ గ్రామ శివారు నందు భూమి ఉందని, ఇట్టి భూమికి నాలా మార్పిడి జరిగిందని, ధరణి వెబ్ సైట్‌లో వ్యవసాయ భూమిగా చూపుతుందని సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రాజీవ్ నగర్‌కు చెందిన ఆకుల సతీష్ రాజీవ్ నగర్ ప్రాంతంలో మీసేవ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తనకు మీ సేవ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రాగం శెట్టి అనిత, సుద్దపల్లి కళావతి, మందమర్రి మండల కేంద్రానికి చెందిన గటికే అమృతలు తాము లక్షెట్టిపేట మండలం కొత్తూరు గ్రామ శివారులో తిప్పని భూమయ్య వద్ద నుండి రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్ ద్వారా భూమిని కొనుగోలు చేశామని, సదరు తిప్పని భూమయ్య మాకు తెలియకుండా ఇట్టి బూమిపై రుణం తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తమకు నూతన పట్టాపాసు పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. ఈ సందర్భంగా జిలనఆల కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 75 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*ముధోల్, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమ వారం బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మ దిన వేడు కలను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మక్దూమ్, ఎంపిటిసి సరళ, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ గోపి పటేల్, నాయకులు బాబు, సంజు, కెర్భ, అశోక్, ధర్మేంధర్, నాగేష్, శంకర్, బసీర్ తదితరులు పాల్గొన్నారు.



## తరి శంకర్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*కడెం, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తరి శంకర్ వాళ్ల నానమ్మ ఇటీవల మరణించడంతో నియోజకవర్గం కంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి లింగాపూర్ గ్రామం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సలీమ్, రహీమ్, సత్యంచారి, కుమార్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

# మంచిర్యాల జిల్లా మందమర్రిలోని లత హైస్కూల్‌ను సీజ్ చేయాలి

**-బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ**

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న లత హైస్కూల్‌లో అనుమతి లేకున్నా నవోదయ కోచింగ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర ఒక్కొక్కరొకొ లక్షల ఫీజు వసూలు చేస్తున్నారని, అనుమతి లేకున్నా ఒకే కాంపౌండ్ లో బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ నిర్వహిస్తున్నారని,అలాగే విద్యార్థుల స్కూల్ టైంలోనే ఫస్ట్ ఫ్లోర్‌లో మున్సిపాలిటీ నుండి అనుమతి లేకున్నా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడంమే కాదు పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఎటువంటి అనుమతి లేకున్నా హాస్టల్స్ నిర్వహిస్తూ నవోదయ కోచింగ్ అంటు లక్షల ఫీజు తీసుకుంటున్న లత హైస్కూల్‌ను సీజ్ చేసి, స్కూల్ నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారికి మంచిర్యాల జిల్లా బిఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఎం.వి గుణ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద, ఆసంపల్లి రమ, లక్ష్మీ, సిద్దు, కుమార్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పి.ఆర్.టి.యూ.టి.ఏస్ వారోత్సవాల సభ్యత్వ నమోదు

మంచిర్యాల, ప్రభాతవార్త



పి.ఆర్.టి.యూ టి.ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సభ్యత్వ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్(బాలుర) ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారామ సమయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోలి మనోహర్, గుండేటి యేగేశ్వర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా సభ్యత్వంతో పాటు సభ్యత్వం పొందిన ప్రతి ఉపాధ్యాయునికి గ్రూప్ ఇన్సూరెన్స్ రక్షణ ఉండాలనే ఉద్దేశంతో క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోనే పటిష్టమైన పి.ఆర్.యు.టి సంఘం ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యల సాధనకై ముందుండి పాఠశాల ప్రతిష్టతకు విద్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మెక్కర్తి వెంకటేశ్వర్లు, ఆసూరి వేణుగోపాల్, మండల అధ్యక్షులు డి.నాగరాజు, సభ్యులు శ్రీనివాస స్వామి, రాజయ్య, ఉదయ్, శ్రీనివాస వర్మ, రాజమౌళి, చారి, భాగ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీనియార్టీ ప్రకారం క్వార్టర్లను కేటాయించడం జరిగింది

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా కాన్ఫరెన్స్ హాల్‌లో సింగరేణి ఎగ్జిక్యూటివ్స్‌కి క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌కు 10 క్వార్టర్స్ ప్రకటించగా 10 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో సీనియార్టీ ప్రకారం 5 గురు ఎగ్జిక్యూటీవ్స్‌కి కాత్వర్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీయం రాజేశ్వర్ రెడ్డి, డివైపిఎం ఆసీఫ్, ఆఫీస్ పర్సనల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రాజలింగు పాల్గొన్నారు.





## మంచిర్యాల పట్టణ ఓబీసీ అధ్యక్షులుగా కొత్తపల్లి రమేష్

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల పట్టణ ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొత్తపల్లి రమేష్ ని నియమించిన ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఈ సందర్భంగా కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావుకి, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖకి ధన్యవాదాలు తెలిపారు. ఓబీసీ సెల్ బలోపేతం చేసి రాబోయే ఎలక్షన్లలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్, కౌన్సిలర్ ఎస్సి సెల్ అధ్యక్షురాలు రామగిని బాణేష్, కౌన్సిలర్ జోగుల సదానందం, కొలం రాజశేఖర్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం జరిగిన పురపాలక శాఖ మంత్రి జన్మదిన వేడుకల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరి శుభాకాంక్షలు తెఉపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ ఛైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్వి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ

జన్నారం, ప్రభాతవార్త

కేటిఆర్ జన్మదినం సందర్భంగా జన్నారం మండలంలో సోమవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు బూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల నాయకులు ఫజల్ ఖాన్ మాట్లాడుతూ కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఫజల్‌ఖాన్, జకుక్ల సురేష్, నర్సింహులు, రాగుల వెంకటేష్, సంతోష్, గుప్త, వెంకటేష్, రాహుల్, సురేష్, జన్నారం పట్టణ నాయ కులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

దండేపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలను కొనియాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ తనయునిగా తను నిర్వహిస్తున్న బాధ్యతలను అభివృద్ధి ఫలాలను త్వరితగతిన పూర్తి చేయడమే గాక 33 జిల్లాల పార్టీ పటిష్టతను మెరుగు పరుస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ మోటపలుకుల గురవయ్య, సహకార సంఘం అధ్యక్షులు కాసగొట్టు లింగన్న, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, మాజీ ఎంపీపీ బండారి మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, టౌన్ అధ్యక్షులు గడిపెల్లి సత్తయ్య, నాయకులు గొట్ల భూమన్న, గడ్డం రాంచందర్, పుట్టపాక తిరుపతి, గోళ్ల రాయమల్లు, నలిమెల సుధీర్, మోటపలుకు గట్టయ్య, సత్తయ్య, పురెళ్ళ లక్ష్మణ్, అఖిల్, బొమ్మెన మహేష్, మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలమయంగా వెంకట్రావ్ పేట్

**-నీట మునిగిన తోట గూడెం**

**-అస్తవ్యస్త డ్రైనేజీతో ఇండ్లలోకి చేరిన మురుగు నీరు**





లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త

లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావ్ పేట్ గ్రామంలో రాత్రి కురిసిన జడివానకు గ్రామమంతా జలమయంగా మారింది. గ్రామంలోని పలు వాడల్లో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారింది. రాత్రి ముసురు ఏకదాటిగా కురవడం వలన రోడ్లన్ని బురదమయంగా మారాయి. అంతేకాకుండా గ్రామ పంచాయతీ గ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవంతో మురుగు నీరు ఇండ్లలోకి వస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోట గూడెం పూర్తిగా నీటితో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్పంచ్ స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపించారు. ముందు చూపు లేని డ్రైనేజితో ముప్పుతిప్పలు పడుతున్నట్లు ప్రజలు మండిపడుతున్నారు. కాగా జేసిబితో మురుగు నీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టినట్లు అధికర యంత్రాంగం తెలిపారు.

## నిలువ ఉన్న పదార్ధాలు పరిశీలన

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

పట్టణంలోని తిలక్ నగర్‌లో గల అంగన్వాడి కేంద్రాన్ని 2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ఆహార పదార్ధాలు నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క లబ్దిదారులకు అందించాలని తెలిపారు. అదేవిధంగా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాలని జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఆంగన్వాడి కేంద్రంలో నిల్వ ఉన్న పదార్థాలను పరిశీలించారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

**ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద బీజేపి నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లు (గృహ లక్ష్మి) పేరుతో ప్రజలను మోసం చేసి మరోసారి అధికారంలోకి రావడానికి సీఎం కేసిఆర్ సిద్ధమవుతున్నారని ఆరో పించారు. కేంద్ర, ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టి ఇవ్వాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు నిధుల మంజూరు చేస్తే సీఎం కేసిఆర్ రాష్ట్రంలో డబుల్‌బెడ్‌రూం పథకంను ఏర్పాటు చేశారని అయిన ప్పటికి జిల్లాలో ఇప్పటి వరకు ఏ ఒక్కరికి ఇల్లు కట్టించలేదని విమర్శించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో దరఖాస్తులు చేసు కోవడానికి సుమారు వెయ్యికి పైగా అర్హులు వచ్చారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా



పాలక్ మాజీ ఎంఎల్‌ఏ లింగయ్య, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, పాల్వా యి హరీష్‌బాబు, ఆత్మారాం నాయక్, ప్రధాన కార్యదర్శి కోట్నాక్ విజయ్, సెర్ల మురళీధర్, ధోని శ్రీశైలం, కస్నీనర్సు వీరభద్రచారి , సొల్లు లక్ష్మి, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రైతు భీమా పత్రాలు అందజేత

**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :**

చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం రైతు భీమా పత్రాలను లబ్దిదారులకు ఎంపీపీ డుబ్బుల నానయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రైతు భీమా నమోదు చేసుకోవాలని అన్నారు. కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన న రపతీ రైతు భీమా చేయించుకోవాలని, రైతులు ప్రభుత్వం నుండి వస్తున్న ప్రతీ ఒక్క సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏఈఓ రామ కృష్ణ మాట్లాడుతూ రైతు భీమా పథకంలో కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు భీమాలో ఇదివరకు నమోదు కాని రైతులు నమోదు చేసు కోవాలని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు లోపు పట్టా దారులు అర్హులు అన్నారు. రైతు భీమా ప్రీమియం (డబ్బులు)ని తెలంగాణ ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ఏ కారణం చేత రైతు మరణించిన రైతు



నామినికి 5 లక్షల భీమా వస్తుందన్నారు. రైతు భీమాలో పేరు తప్పుగా నమోదైతే లేదా నామినిని మార్చుకోవాలంటే క్లస్టర్‌లో ఉన్న ఏఈఓలకు సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మండల అధ్య క్షుడు వెంకయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ రాజన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మారుతి, నాయకులు జాడి తిరుపతి, శ్రీనివాస్, జగదీష్,పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం పున: ప్రారంభం

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ప్రజా బంధు అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని వారు తెలిపారు. కంటి శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్‌కార్డు జిరాక్స్(2), రేషన్ కార్డు జిరాక్స్ (2), ఫోటోలు(2) తీసుకు రావాలని వారు తెలిపారు. వివరాల కోసం 8008880802 నెంబర్‌కు సంప్రదించాలని వారు కోరారు.

## నేడు ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో శివాభిషేకం

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో పవిత్ర శ్రావణమాసంను పురస్కరించుకుని మంగళ వారం శివాభిషేకం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు మహా ప్రసాదం కావడి యాత్ర సమితి సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.. శివాభిషేకం కార్యక్రమంలో భాగం గా ఉదయం 7.31 గంటలకు హనుమాన్ మందిర్ వద్ద కావడి పూజ అనంతరం శోభాయాత్రగా ఈస్‌గాం శివమల్లన్న ఆలయం వరకు చేరుకుని శివాలయంలో అభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఆది దంపతుల కృపా కటాక్షములను పొందాలని వారు కోరారు. శివాభిషకం కార్యక్రమంలో భాగంగా ప్రసాదం కావడి యాత్ర సమితి సభ్యులు పవన్ బర్దేవ, శశి లోయ, అతుల్ గోయల్, ద్వారక జవర్, పంకట్ అసావా, వినీత్ సరఫ్, ప్రయోగ్ తివారి, శివగౌడ్ ఆధ్వర్యంలో ప్రసాదం అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఈనెల 27న ఆసిఫాబాద్ మండల సర్వసభ్య సమావేశం

**ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :** ఆసిఫాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శశికళ సోమారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వమించే ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని గౌరవ సభ్యులు, అధికారులు తన నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :**



రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ ఎస్ నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జడ్పి చైర్పన్ కోవలక్ష్మి నివాసంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్పతో కలిసి కేటిఆర్ జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసిల ఫోరం అధ్యక్షుడు అరిగె నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, యువ నాయకుడు కోవ సాయినాథ్ నాయ కులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సి కమిటిని వెంటనే వేయాలి

**కెరమెరి , ప్రభాతవార్త :**



పీఆర్సి కమిటిని వెంటనే వేయాలని 2023 సంవత్సరానికి సంబంధించిన పీఆర్‌టియూ టీఎస్ సభ్యత్వ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కెరమెరిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి అడె ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సి కమిటి వెంటనే వేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులను అన్ని కార్పొరేట్ హాస్పిటల్‌లో చెల్లుబాటు అయ్యేటట్లు ఇవ్వాలని మరియు పెండింగ్ బిల్లు బకాయిలను త్వరలో చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పీఆర్‌టియూ టీఎస్ కెరమెరి మండల అధ్యక్షులు జి. భరత్ రావు ప్రధాన కార్యదర్శి లేవల్ కామార్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్, మండల వమిళా కార్యదర్శి ఎస్ విమల, కార్యదర్శి విలాస్ మహిళా ఉపాధ్యాయులు, పీఆర్‌టియూ సీనియర్ కార్యకర్తలు మౌనిక, సంతోష్‌కుమార్, దివ్య, గంగాసాగర్ , సంతోష్, ప్రవీణ్‌కుమార్,సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లు నడిపితే చర్యలు తప్పవు

**పెంచికల్‌పేట్ , ప్రభాతవార్త :** పెంచికల్ పేట్ మండలంలోని ట్రాక్టర్ యజమానులకు తహసీల్దార్ పి. సరిత పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆస్తులైనటువంటి రోడ్లను ట్రాక్టర్‌కు కేజీవీల్స్ వేసుకొని రోడ్లపై తిరుగుతూ ధ్వంసం చేస్తే జరిమానా విధించి శాఖాపరమైన చర్యలు తీసుకుకోబడతాయని అన్నారు. కావున ట్రాక్టర్ యజమానులు సాధారణ టైర్లతో పొలాల దగ్గరికి వెళ్లిన తర్వాత కేజీ వీల్స్ ఎక్కించుకోవాలని అన్నారు. లేదా పట్టీలు వేసుకుని వెళ్లాలని సూచించారు. ఈ నిబంధనలను ప్రతీ ఒక్కరు పాటిస్తూ రోడ్ల సంరక్షణకు సహకరించాలని అన్నారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి రైతు మృతి

**సిర్పూర్(టి) , ప్రభాతవార్త :**



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వాగులో ప్రమాదవశాత్తు రైతు పడి మృతిచెందినట్లు ఎస్ఐ దీకొండ రేమష్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గంట చీకటి (68) సంవత్సరాలు రైతు రోజు మాదిరిగా ఎడ్లని తీసుకొని పత్తి చేనుకు వెళ్తుండగా వాగు దాటే క్రమంలో ఆదివారం రోజున ప్రమాదశాత్తు వాగులో నీటి ప్రభావం ఎక్కువ ఉండడంతో రైతు నీటిలో కొట్టుకుని వెళ్లినట్లు తమ మనుమడు చూసి పక్కన రైతులకు తెలిపారు. వారు కుటుంబ సభ్యులకు తెలపవడంతో హుటాహుటిన వారు ప్రమాదం జరిగిన చోటకు వచ్చిన రాత్రి వరకు వెతికారు. సోమవారం రోజు ఉదయం పక్క చెట్ల పొదల్లో శవం లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతిడి భార్య ఈశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దీకొండి రమేష్ గౌడ్ తెలిపారు.

## అంతరాష్ట్ర రాకపోకలు నిలిపి వేసిన అధికారులు

**సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అంతరాష్ట్ర వంతెనలు లో లేవల్ వంతెనలపై నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో సిర్పూర్ మండలానికి రవానా వ్యవస్థ స్తంభించిపోయింది. సిర్పూర్ (టి) ఫోర్స్ అంతరాష్ట్ర వంతెన వెంకట్‌రావుపేట వద్ద పెన్‌గంగా ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మహారాష్ట్ర వైపు ప్రజలకు అధికారులు రాపోకలు నిలిపివేశారు. హుడికిలిలో లేవల్ వంతెన పై నుండి వరద నీరు ప్రవహిస్తుండంతో మండలంలోని జక్కాపూర్ మాకిడి రాజూరా రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురైనట్లయితే తహసీల్దార్ రియాజ్ అలీ, ఎస్ఐ దీకొండ రమేష్‌గౌడ్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

## షీటీం సేవలపై అవగాహన పెంచుకోవాలి




**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :** షీటీం సేవలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని షీటీం ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కాగజ్ నగర్‌లోని కేజీబివి పాఠశాలలో జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, విద్యార్థులు, యువ తులు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్ ను సంప్రదించాలని సూచించారు.సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, ఇతర వాటి గురించి విద్యా ర్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని లేదా సీటీం నెం. 8712670565కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు సునిత, రమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టిన రోజుకు ఆదివాసుల మునగవనం కానుక



**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలోని అత్యంత మారుమూల గిరిజన ఆదివాసీ గ్రామమైన దేడ్రా గ్రామపంచాయతీలో మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివాసులు, గిరిజన చిన్న పిల్లలు సైతం ఉత్సాహంతో ఏకకాలంలో 4వేల మునగ మొక్కలను ఐదు ఎకరాల విస్తీర్ణంలో నాటారు. దీనికి మునగ వనం గా నామకకరణం చేసి కేటీఆర్‌పై వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ భీంరావు పటేల్ మాట్లాడారు. కేటీఆర్ నిండు నూరేళ్లు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చల ఉంచాలని ఆదివాసీ గిరిజనులు తమ ఆశీస్సులు అందజేశారు.

## రాజకీయ బలంతో అధికారి బదిలీపై వేటు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
మండలంలోని కొందరి స్వార్ధ ప్రయోజనాల నాయకుల కోసం నిజాయితీగల అధికారులపై బదిలీ వేటు చేస్తున్నట్లు సమాచారం. మండలంలోని గ్రామ పెద్ద మాట పెడ చెవిన పెడుతూ చెప్పిన మాటలు వినకుండా వ్యవహరిస్తున్నాడు అనే ఉద్దేశంతో తన కులానికి సంబంధించిన అధికారిని నియమించాలని నియోజక వర్గ నాయకులతో ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం. కాగా రానున్నది ఎలక్షన్ సమయం కాబట్టి వచ్చే వారికి మండలంపై పట్టు ఉండక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పుడున్న గ్రామ పంచాయతీ అధికారి ఉన్నట్లయితే తనకు అన్ని విధాల ఓటర్లపై అవగాహన కలిగి ఉంటాడు. కాబట్టి ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటాడని అటు అధికారులతో ఇటు ప్రజలలో నడుస్తున్న హాట్ టాఫిక్.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలంలోని సోమవారం కజ్జర్ల గ్రామానికి చెందిన గడుగు ప్రవీణ్ యాక్సిడెంట్ జరగడంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స చేసుకొని గ్రామానికి రావడంతో వారిని జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పరామర్శించారు. అలాగే దేవపూర్ గ్రామానికి చెందిన అందర్ వార్ రాములు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, అదే గ్రామానికి చెందిన దాతాజీ రాములు ఇల్లు వర్షాలతో కూలిపోవడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. వీరితో పాటు ఎంపీటీసీలు కమలాకర్, రమేశ్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, రఘు, తిరుపతి, పూర్ణచందర్, ప్రపుల్ రెడ్డి, శ్రీనివాస్, గొల్ల శ్రీను, నర్సింగ్, నరేష్, చిన్న భూమన్న, కిరణ్ ఉన్నారు.

## బేల నూతన ఎస్సైగా రాధిక

**బేల, ప్రభాతవార్త:**



మండల నూతన ఎస్సైగా రాధిక బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా నుంచి పలువురు ఎస్సైలను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఈప్రక్రియలో భాగంగానే ఎస్సైగా పని చేస్తున్న కృష్ణకుమార్‌ను ఇతర జిల్లాకు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో రాధిక నూతన ఎస్సైగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో పలువురు స్టేషన్ పోలీసులు నూతన ఎస్సైకి అభినందనలు తెలిపారు.

## నర్సంపేట ఏసిపిగా తిరుమల్

**నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో భారీగా బదిలీల పర్వం కొనసాగుతున్న తరునంలో నర్సంపేట ఏసీపీగా తిరుమల్ సోమవారం విధులు చేపట్టారు. ఇంత కాలం ఇక్కడ పనిచేసిన ఏసిపి సంపత్‌రావు ఇంటలీజెన్స్ విభాగానికి బదిలీ కాగా ఇదే శాఖలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న బదిలీపై నర్సంపేటకు వచ్చారు. గతంలో ఇదే డివిజన్‌లో నెక్కొండ సిఐగా పనిచేసిన తిరుమల్‌కు డివిజన్‌పై అన్ని రంగాల్లో అవగాహన ఉంది. ఈ సందర్భంగా ఏసిపి సంపత్‌రావు సోమవారం తిరుమల్‌కు బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఏసిపి తిరుమల్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు.

## పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



**నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. గత 20 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు సిబ్బంది తమ న్యాయమైన కోర్కొలను పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట ఎంపిడివో కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావంగా దీక్షకు మద్దతు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల్లో మమేకమవుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ అతికొద్ది వేతనంతో తమ కుటుంబాలను పోషించలేక వాళ్ల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రబుత్వం పెడచెవున పెడుతుందన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి దొంతి పరామర్శ

**చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త**
మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యురాలు దొంతి యాదమ్మ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరొద్దిన్, అన్నెబోయిన రమేష్, భద్రయ్య, చిట్టె లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## పంచాయతి కార్మికుల వంటావార్పు

**గూడూరు, జూలై 24, ప్రభాతవార్త**



గూడూరులో పంచాయతి ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సమె మ్మ శిబిరంలో పంచాయతి కారి మ్మకులు తమ ఆందోళనను కొనసాగించారు. సమ్మెలో భాగంగా పలు రూపాల్లో నిరసనలు తెలుపుతున్న కార్మికులు సోమవారం వంటావార్పు నిర్వహించి తమ నిరసన తెలిపారు. సమ్మె శిబిరం వద్ద వర్షంలో తడుస్తూ కూడా వంటావార్పు నిర్వహించారు. సమ్మెలో పాల్గొన్న పంచాయతి కార్మికులతో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బందికి వంటావార్పులో తయారు చేసిన భోజనాన్ని రోడ్డు పక్కన టెంట్ కింద వడ్డించారు. పంచాయతి కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెపై ప్రభుత్వం ధృష్టి సారించి తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, పంచాయతి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ ఉద్యోగ భధ్రత కల్పించాలని, ప్రభుత్వ ప్రత్యేక గ్రాంటు ద్వారానే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్మిక సంఘాల జెఎసి నాయకులు వెంకటయ్య, మొహినొద్దీన్, గోపాల్, ఉప్పలయ్య, సత్యనారాయణ, ముత్తయ్య, అయిలయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, వీరమల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

**గూడూరు, జూలై 24, ప్రభాతవార్త**



నిరుపేద ముస్లిం మైనారిటీ వర్గాలకు రూ.లక్ష ఆర్థికసాయం మంజూరు చేస్తు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చిత్రపటాలతో ఉన్న ఫ్లెక్సీకి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే జిఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్ఎంపిపి ఆరె వీరన్న, బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, వేణుగోపాల్‌రెడ్డి, సంపత్‌రావు, చీదురు వెంకన్న, మున్నా, హైమద్, వహీద్, జావేద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ

**కాటారం, జూలై 24, ప్రభాతవార్త**
కాటారం మండలంలోని గంగారం గ్రామంలో మంతెన అంకయ్య, చేపెల్లి రాజక్క, మడక తిరుపతి, చీరాల వీరారెడ్డి, గుర్రాల నర్సయ్య, కొత్తపల్లి రాంరెడ్డి, పున్నమి లచ్చయ్య, కుంభం లచ్చిరెడ్డి, రత్నలక్ష్మీ, చల్ల మల్ల య్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల–తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి–రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

**-తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో నగ్నంగా నడిపించి అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే ఉరి తీయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ డిమాండ్ చేశారు. ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని, నెలల తరబడి ఆందోళనలు జరుగుతున్న అక్కడి ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.

## పాఠశాల వ్యాన్ బోల్తా

### తప్పిన పెను ప్రమాదం

**కేసముద్రం, జూలై 24, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు వెళుతున్న వ్యాన్ అదుపు తప్పి బోల్తా కొట్టిన సంఘటన సోమవారం జరిగింది. ఈ ప్రమాద సంఘటన జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో తల్లిదండ్రులు, పట్టణ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.



కేసముద్రం మండల కేంద్రానికి చెందిన శ్రీచైతన్య పాఠశాలకు చెందిన బస్సు సోమవారం సాయంత్రం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ వద్ద బైపాస్ రోడ్డులో బోల్తా పడింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులను బస్సులో తీసుకువెళుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. బైపాస్ రోడ్డులో ప్రయాణిస్తు అదుపుతప్పిన వాహనం రోడ్డు పక్కనే ఉన్న గోతుల్లోకి పడిపోయింది. వెంటనే అక్కడి పరిసరాల్లో ఉన్నవారంత ఒక్క ఉదుటున్న బస్సు వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు అద్దాలను పగులగొట్టి విద్యార్థులను బయటకు తీసారు. బస్సులో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తున్నది. వీరంతా స్వల్ప గాయాలతో ఈ ప్రమాద సంఘటన నుండి బయట పడ్డారు. బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలకు నెలవుగా మారిన బైపాస్ రోడ్డు మూల మలుపు వద్ద అధికారులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కాటారం, జూలై 24, ప్రభాతవార్త**



మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శంకరయ్య(50) అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య నీరజ ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహాదేవపూర్ లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రజాసంఘాలు



**దుగ్గొండి, జూలై 24, ప్రభాతవార్త**

మణిపూర్‌లో కూకి తెగకు చెందిన ఆదివాసీ మహిళను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చేయడాన్ని పీవోడబ్ల్యూ స్త్రీ, సంఘటన, రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండలంలోని తిమ్మంపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కూనూర్ సతీష్, కుమార్, శివరాత్రి కుమార్, ఎలకంటి కుమారస్వామి, శ్రీరాముల ప్రశాంత్, కడారి నగేషన, కడారి సురేష్, శివరాత్రి, స్వప్న, కొలువుల రాధిక, మేక సుజాత, కొలువుల స్వామి, బాషబోయిన రాజు, గట్టు మొగిళి, సంకటి సుదర్శన్, కుమ్మరి కుంట్ల రాంబాబు, దండు ఐలయ్య, కొలిపాక సాయి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి దొంతి పరామర్శ



**దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన ఏదెల్లి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఏదెల్లి సాంబరెడ్డి మృతిచెందగా ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల్లబాబు, నర్సంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్‌రెడ్డి, ఒలిగే నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకు వెళ్లాలి

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, జులై 24, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని లలితా కన్వెన్షన్ సెంటర్‌లో బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు మొలుగూరి శ్రీనివాస్, సోషల్‌మీడియా కన్వీనర్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యూత్ కమిటీ, సోషల్‌మీడియా కమిటీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. సీఎం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాని తెలియజేశారు. గతంలో ఎమ్మెల్యే అంటే ఐదేళ్ల ఒకసారి ఎన్నికల ముందు వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో కాలికి బలపం పట్టుకొని ఊరూరు తిరుగుతూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు. కరువుతో తండ్లాడిన తెలంగాణలో నేడు నాట్లు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి వచ్చిందన్నారు. ఎటు చూసినా తెలంగాణ రాష్ట్రం వచ్చబడిందని గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి ప్రజలు చూస్తున్నారన్నారు. బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కరెంటు సాగు తాగు నీటికి కటకట దేశంలో 24 గంటల ఉచిత కరెంటు వ్యవసాయానికి ఇస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిదులు, యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సోషల్‌మీడియా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**రాయపర్తి, జులై 24, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర పురపాలక ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ జిల్లా నాయకులు వనజరాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బెట బాబు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీలు బిల్లా రాధికసుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశీనాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి. ఉస్మాన్, కుందూరు యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు లేతాకుల యాదవరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్, దేధావత్ వెంకన్న, ఎంపిటీసీ భూక్యా గోవిందునాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, చందురామ్, ఐత కుమార్, పరుపాటి రవీందర్‌రెడ్డి, పోగులకొండ వేణు, మంద యాకుబ్‌రెడ్డి, బిద్దం రంగారెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి,గౌడనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పొనుగోడు పాఠశాలలో అధికారుల విచారణ



**గూడూరు, జూలై 24, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు పాఠశాలను ఎమ్పీపీ శ్రీదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో ఎస్ఎంసి చైర్మన్ పాఠశాల హెచ్ఎంపై చేసిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టారు. అయితే ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ ఫిర్యాదు దారుడైన ఎస్ఎంసి చైర్మన్ విచారణకు హాజరు కానందున తమ విచారణను మరో రోజుకు వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్థిక పరమైన అంశాలతో పాటు మొత్తం 15 అంశాలపై ఆరోపిస్తూ హెచ్ఎంపై పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జమీల్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారని, తమ విచారణ సందర్భంగా సోమవారం హెచ్ఎం పూలోసింగ్‌ను ఈ ఆరోపణలపై అంశాల వారీగా ఉపాధ్యాయ సిబ్బంది సమక్షంలోనే విచారణ జరిపినట్లు తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ హాజరు కాకపోవడం వల్ల విచారణ పూర్తి స్థాయిలో చేయలేకపోయామని వారు తెలిపారు. ఇదిలా ఉండగా అధికారులు పాఠశాలను సందర్శించినట్లు తెలుసుకున్న పలువురు పేరెంట్స్‌తో పాటు కొంత మంది గ్రామస్తులు కూడా పాఠశాలకు చేరుకొని అధికారులతో మాట్లాడి వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిసింది. ఎస్ఎంసి కమిటీని కొత్తగా ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను పాఠశాలలో నియమించాలని కోరుతూ వినతి పత్రాలు ఇచ్చినట్లు కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావు తెలిపారు. గతంలో పని చేసిన ప్రైవేటు ఉపాధ్యాయులు ఈనెల 19 నుండి విధులకు రాకపోవడంతో పాఠశాల అవసరాల దృష్ట్యా ఇప్పటికే నలుగురిని డిప్యూటేషన్‌పై పాఠశాలకు పంపించగా వారు విధులకు హాజరువుతున్నారని, మరొక ఐదుగురిని మంగళవారం నుండి పాఠశాలకు పంపించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వీరి వెంట మండల నోడల్ అధికారి హనుమంతరావు కూడా పాల్గొన్నారు.

## చిర్రకుంటతండాలో వైద్య శిబిరం



**గూడూరు, జూలై 24, ప్రభాతవార్త**

గత కొన్ని రోజు లుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణపై ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్యాధి కారులు అప్రమత్తమ య్యారు. ఈమేరకు గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణతో పాటు దోమల నివారణకు మందుల పిచికారి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని అయోధ్యా పురం పిహెచ్‌సి పరిధిలోని చిర్రకుంటతండాలో ప్రత్యేక వైద్యాశిబిరం నిర్వహించి తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తండాలో 56 మందికి వైద్య పరీక్షలు చేయగా అందులో 56 మందిని పరీక్షించి అందులో ముగ్గురు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందని, వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి మందులు ఇవ్వడం జరిగిందని పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తండా వాసులకు వివరించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని చిన్నఎల్లాపురం, హామీతండా గ్రామాలలో సోమవారం ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి చేయించినట్లు వైద్యాధికారిణి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలునాయక్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి గోపిచంద్, సూపర్‌వైజర్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై చిత్త శుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం

**-మాజీ ఎంపీ రమేష్ రాథోడ్**

**-డబుల్ బెడ్ రూం పేరుతో పేద ప్రజలను డబుల్ మోసం చేసిన కేసిఆర్**

**-బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

మంచిర్యాల, ప్రభాతవార్త

పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించాలని డిమాండ్ చేస్తూ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో డబుల్ బెడ్ కూం అర్హులతో కలిసి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్‌కి దోచుకోవడం ఉన్న శ్రద్ద పేద ప్రజల పై లేదని అన్నారు. గత 9 సంవత్సరాలలో ఒకరికి కూడా డబుల్ బెడ్ రూం ఇల్లు అందించకుండా పేద ప్రజలను మోసం చేశారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస యోజన ద్వారా వస్తున్న రాష్ట్ర ప్రజలకు రాకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ అడ్డుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తే అర్హులైన పేద ప్రజలకు అందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు దాటిన ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇల్లు అందించలేదని అన్నారు. డబుల్ బెడ్ రూం పేరుతో పేద ప్రజలను ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ మోసం చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి ఉండే ప్రగతి భవన్ 4 నెలల్లో, ఎమ్మెల్యే దివాకర్ రావు క్యాంప్ ఆఫీస్ 6 నెలల్లో పూర్తి చేసుకున్నారు. కానీ పేద ప్రజలకు మాత్రం డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని అన్నారు. గ 6 నెలల క్రితం లాటరీ ద్వారా ఎంపిక చేసిన 330 మందికి ఇప్పటి వరకు ఎందుకు ఇల్లు కేటా యించ లేదని ప్రశ్నించారు. లాటరీ ద్వారా ఎంపిక అయిన వారిలో నిజమైన అర్హులను గుర్తించి నెల రోజుల్లో ఇల్లు కేటాయించకపోతే బిజేపి ఆధ్వర్యంలో ఎంపికైనా లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాసయోజన ద్వారా మోదీ ప్రభుత్వం దేశం అంతట ఇండ్లు కట్టిస్తూ ఉంటే మన రాష్ట్ర ప్రజలకు ఆ ఇండ్లు దక్కకుండా కేసిఆర్ అడ్డుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఇండ్లు అందించాలని డిమాండ్ చేస్తూ 24వ తేదీన అర్హులతో కలిసి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తామని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు చెల్లని పట్టాలు ఇచ్చి పేద ప్రజలను మోసం చేసిన ఘనత ప్రేమ్‌సాగర్ రావు దే అని అన్నారు. జిల్లా ర్పజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో మోస పోయారని అన్నారు. రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, అందుగుల శ్రీనివాస్, మునిమంద రమేష్, ఆగల్ డ్యూటీ రాజు, ముల్కల్ల మల్లారెడ్డి, రాచర్ల సంతోషన, తోట మల్లిఖార్జున్, పానుగంటి మధు, ఆకుల అశోక్ వర్ధన్, రేకందర్ వాణి, జోగుల శ్రీదేవి, మాదవరపు రమణ రావు, గుండా ప్రభాకర్, తుల ఆంజనేయులు, పట్టి





వెంకట కృష్ణ, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, గొప్పు కిషన్, హరిగోపాల్, గోపతి రాజయ్య, పైడిమల్ల నర్సింగ్, వేల్పుల శ్రీనివాస్, లావణ్య, వాణీ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

**- డబుల్ బెడ్ రూమ్‌ల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

2014 ఎన్నికల్లో 2018 ఎన్నికల్లో రెండు సార్లు టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, ఓట్లు వేయండ డబుల్ బెడ్ రూమ్‌లు పొందండి అంటూ ప్రచారం చేసి గెలిచిన తర్వాత పేదలకు మొండి చేయిని చూపించిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వందలాది మంది డబుల్ బెడ్ రూమ్‌లకు అర్హులైన పేదలు పాల్గొన్నారు.

**తెలంగాణ యాసను భాషను వాడుకొని మోసం చేసింది బీఆర్ఎస్...**



- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గంగారెడ్డి

గత 9ఏండ్లుగా తెలంగాణ ప్రజల సెంటి మెంట్‌ను వాడుకుంటూ మోసం చేస్తుంది ఈ ప్రభుత్వం బాటసింగారం గ్రామంలో మొదటి సారి డబుల్ బెడ్‌రూమ్‌కు భూమి పూజ చేసి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం వాటిని ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ఈ మోసాన్ని ఎండగట్టేందుకు నడుంబిగించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అక్కడికి వెళ్లకుండా పాశవికంగ కేంద్ర మంత్రి అని చూడకుండా నిర్బంధించిందన్నారు. నరేంద్ర మోడీ పేదలకు గృహ నిర్మాణం కోసం ప్రధాన్ మంత్రి అవాస్ యోజన పథకం కింద దేశంలోని ప్రతి పేద వానికి సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో బీజేపీ పాలిత రాష్ట్రమైన, ఇతర రాజకీయ పార్టీల పాలనలో ఉన్న అందరికీ అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా నాయకులు ఆధినాథ్, లోక ప్రవీణ్‌రెడ్డి, మయూర్ చంద్ర, సుహాసినిరెడ్డి, లాలామున్న, గంగారెడ్డి, చిల్కూరి జ్యోతిరెడ్డి, రాందాస్; ధోనిజ్యోతి, దినేష్ మటోలియా, సుభాష్, మరప రాజు, జోగురవి, ఆకుల ప్రవీణ్, రఘుపతి, సంతోష్, పదాధికారులు, కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ నామినేషన్స్ ఈనెల 31వ తేదీలోపు పూర్తి చేయాలి

**జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్**

కెరమెరి , ప్రభాతవార్త :

కెరమెరి మండలకు సంబంధించిన అన్ని యాజ మాన్యాల ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉన్నన పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ నామినేషన్స్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ మాట్లాడుతూ అన్ని యాజమాన్యాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇన్‌స్పైర్ ఎగ్జిబీషన్ ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ప్రతీ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్తులను వివరాలను నామినేషన్ చేయడానికి వీలు ఉంటుందని పేర్కొన్నారు. కావున ప్రతీ పాఠశాల నుండి ఐదు నామిషన్లు పూర్తి అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కోరారు. దేశ వ్యాప్తంగా 1లక్షల ప్రాజెక్టులను, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల ఉత్తమ ప్రయోగాలను ఎన్నిక చేయ బడతాయని వీటిలో ప్రతీ ఒక్క ప్రాజెక్టు తయారికి వినియో గించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎన్నిక అయిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎన్నిక అవుతారని , రాష్ట్ర నుండి జాతీయ స్థాయికి 60 ప్రాజెక్టులను ఎన్నిక చేస్తారని ఈ 60న రపాజెక్టులకు పేటెంటన ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జాతీయ స్థాయిలో ఎన్నికైన విద్యార్థులకు త్రిబుల్ ఐటిలలో ప్రవేశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఆసక్తిని పెంపొందించేలా ఇన్‌స్పైర్ నామినేషన్‌లు చేయాలని కోరారు. ఈ సంవత్సరం విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లేల కృషిచయాలని కోరారు. రిసోర్స్ పర్సన్‌లు మామిడాల తిరుపతయ్య, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సీఎం గిరి వికాసం, టీఎస్ ఐపాస్, ఆయిల్ ఫామ్ వంటి పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ఆయిల్ ఫామ్ పంటలపై స్థానిక సర్పంచులతో మాట్లాడి రైతులతో అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని వీటిని వేగవంతం చేయాలని, వీటి వల్ల వచ్చే లాభాలను రైతులకు వివరించాలని కోరారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. నటరాజ్, ఆర్టీఓ స్రవంతి, అధికారులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో టేకు కలప దొంగల అరెస్ట్

ముధోల్, ప్రభాతవార్త :



టేకు కలపను దొంగలించిన నింధితులను అరెస్ట్ చేసినట్లు భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత నెలలో 26వ తేదిన మండల కేంద్రంలోని మధుకర్ కండపాక్ గత 20 సంవత్సరాల నుంచి టేకు ఫామ్‌లో పెంచుతున్న టేకు చెట్లను దొంగలించారు. రైతు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదే క్రమంలో శుక్రవారం రాత్రి మరోసారి టేకు చెట్టును నరికి తీసుకువెళ్తున్న ముగ్గురు దొంగలను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్‌చేసి రూ.2 లక్షల విలువ గల టేకు దుంగలు, బొలేరో వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన షేక్ గౌస్, ఫిరోజ్‌ఖాన్, షేక్ సాజిద్‌ను, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మరో నలుగురు జావెద్ అఫ్రోజ్, మహబూబ్, బాసిత్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. స్థానిక సిఐతో పాటు ఎస్సై, సిబ్బంది సమయస్ఫూర్తిని ప్రదర్శించి దొంగలను అరెస్ట్ చేయడం పట్ల అభినందించారు. ఈ విలేకర్ల సమావేశంలో సిఐ వినోద్‌రఎడ్డి, ఎస్సైలు సాయి కిరణ్, మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టుకు చేరుతున్న వరదనీరు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో అప్రమత్తమైన అధికారులు కడెం ప్రాజెక్టు 4 వరదగేట్లు ఎత్తి దిగువకు 22012 క్యూసెక్కుల నీటిని దిగువకు గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు, 7.603 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 691.475 అడుగులు ఉంది. 5.571 టీఎంసీలలో కొనసాగుతుంది. ఇన్‌ఫ్లోగా ప్రాజెక్టులోకి 20529 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడంతో ప్రాజెక్టు 4 వరద గేట్లు ఎత్తి దిగువకు 22012 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువనున్న గోదావరిలోకి వదులుతున్నారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలకు ప్రజలు ఎవరూ కూడా వెళ్లవద్దని సూచించారు.